మనం అమరావతి
బుధవారం | 3 | జనవరి | 2018 | పేజీలు : 8

ప్రతిపక్షాల విమర్శలు సహేతుకంగా ఉండాలి



జన్మభూమి సభలో మాట్లాడుతున్న శ్రీరాం రాజగోపాల్

2 లో

అర్హుల చెంతకు సంక్షేమం

- జన్మభూమి ద్వారా ఫెన్షన్లు, రేషన్‌కార్డులు తక్షణమే మంజూరు
- ప్రతి ఒక్కరికీ మేలు చేసే విధంగా ప్రభుత్వ పనితీరు
- ప్రతి ఎకరానికి సాగునీరందిస్తాం..
- మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

చందర్లపాడు, జనవరి 2, మనంన్యూస్:



జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

2 లో..



సంక్రాంతి కానుక పంపిణీ చేస్తున్న మంత్రి కామినేని

- మంత్రి కామినేని

కైకలూరు, జనవరి 2, మనం న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర వైద్యవిద్య ఆరోగ్య శాఖామంత్రి, బీజేపీ కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. 5వ విడత జన్మభూమి, మావూరు కార్యక్రమం కైకలూరు మండలం వేమవరప్పాడు గ్రామంలో మంగళవారం ఆయన ప్రారంభించారు. వేమవరప్పాడు పంచాయితి కార్యాలయం వద్ద జన్మభూమి సభలో మంత్రి కామినేని మాట్లాడుతూ సమస్యలపై ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరగకుండా వారివారి గ్రామాల్లోనే జన్మభూమి కార్యక్రమంలో అర్జీలు ఇచ్చి పరిష్కరించుకునెందుకు ఈ కార్యక్రమాన్ని చంద్రబాబు ప్రవేశపెట్టారన్నారు.

మిగతా 2లో...

జన్మభూమితో సమస్యలు పరిష్కారం

- మంత్రి ప్రత్తిపాటి

గుంటూరు, జనవరి2, మనం న్యూస్: సమస్యల పరిష్కారానికి జన్మభూమి - మాఊరు కార్యక్రమాని ఒక వేదికగా మలచుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మంగళవారం చిలకలూరిపేట నియోజక వర్గ పరిధి, నాదెండ్ల మండలం, సాతులూరు గ్రామంలో జరిగిన 5వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పుల్లారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, ప్రజలు వీటిపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

సంక్షేమ కార్యక్రమాలతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఒక్క సాతులూరు గ్రామంలోనే రూ. 24 కోట్లుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నియోజక వర్గ పరిధిలో రైతులకు 200 ట్రాక్టర్లు మంజూరు చేశామన్నారు. రూ. 37.34 లక్షలుతో నిర్మించిన అంతర్గత సిమెంటు రోడ్డు, సైడు కాలువలకు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందించారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ ప్రత్యేక అధికారి హేమా, ముని వెంకటప్ప, పలు శాఖల జిల్లా అధికారులు, మండల, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



నందిగామ నూతన పోలీసుస్టేషన్ భవనాన్ని పరిశీలిస్తున్న మంత్రి

పోలీసుల పనితీరు భేష్

- ఫ్రెండ్లీ పోలీస్‌తో ప్రజలకు సేవలు అందించాలి
- మంత్రి దేవినేని ఉమా

2 లో..

పోలీసుల పనితీరు భేష్

నందిగామ, జనవరి 2, మనంన్యూస్: నందిగామ డివిజన్‌లో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు పోలీస్ శాఖాధికారులు చేస్తున్న కృషిని మంత్రి ఉమా అభినందించారు. ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించే విధంగా ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. నందిగామ పోలీసు స్టేషన్ నూతన భవనాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. నందిగామ నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు, జన్మభూమి గ్రామసభల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి ఉమా నందిగామకు విచ్చేసి స్థానిక రైతుబజారు పక్కన నూతనంగా నిర్మించిన పోలీసుస్టేషన్ భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూతన పోలీస్‌స్టేషన్‌ను త్వరలో ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. ఆధునిక టెక్నాలజీని పోలీసులు అందిపుచ్చుకుని నేరాలను అదుపు చేయాలని నందిగామ జాతీయ రహదారికి ఆనుకుని ఉండడంతో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిపై దృష్టి సారించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో నందిగామ డిఎస్‌పి టి.రాధేష్‌మురళీ, కంచికచర్ల జడ్‌పిటిసి కోగంటి బాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ రామకోటేశ్వరరావు, బండారు హనుమంతరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు కొండూరు వెంకట రమణ, నందిగామ రూరల్ సిఐ ఎస్ఎన్ఎన్ మూర్తి, ఎస్ఐ ఏసోబు, మైనార్టీ నాయకులు షేక్ గౌస్, తదితరులు పాల్గొన్నారు.

7న అమరావతి మారథాన్

- విజయవాడ సీపీ గౌతం సవాంగ్



మారథాన్ టీ షర్టులు ఆవిష్కరిస్తున్న సీపీ గౌతం సవాంగ్

(మనం న్యూస్ ప్రతినిధి, విజయవాడ): ఈ నెల ఏడవ తేదీన విజయవాడో అమరావతి మారథాన్ రన్ ను నిర్వహిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్ తెలిపారు. రన్ ఫర్ అమరావతి స్లోగన్ తో దీన్ని నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. మంగళవారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..విజయవాడలో మూడవసారి ఈ మారథాన్ నిర్వహిస్తున్నామని, దీనిలో ఏడు వేలకు పైగా పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. దీప్ ట్రస్ట్ సహకారంతో హాఫ్ మారథాన్, 10కె 5కె రన్ ను నిర్వహిస్తున్నామన్నారు. మారథాన్ లో పాల్గొనే వారు తమ పేర్లను 'అమరావతి మారథన్.రన్' లో నమోదు చేసుకోవ్వ న్నారు. సీఎం చంద్రబాబు ఈ మారథాన్ ను ప్రారంభిస్తారని తెలిపారు. ఏడవ తేదీ ఉదయం 6గ.లకు ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం దగ్గర నుంచి ఈ పరుగు మొదలవుతుందని చెప్పారు.

ప్రతిపక్షాల విమర్శలు సహేతుకంగా ఉండాలి

జగ్గయ్యపేట, జనవరి 2, మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు నిరంతరం శ్రమిస్తున్నారని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ అన్నారు. పట్టణంలోని 1వ వార్డులో జరిగిన గ్రామ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేయడం సరైందే అయినప్పటికి చేసే విమర్శలలో వాస్తవాలు కనిపించేలా ఉండాలని అన్నారు. నూతన రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ఆర్థిక లోటులో వున్న పరిస్థితులను అధిగమిస్తూ మరోవైపు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని అన్నారు. అర్హులైన వారందరికి గృహాలు ఇతర పెన్షన్ల వసతిని కల్పిస్తున్నామని భూములు ఉన్న ప్రాంతంలో నివాశనాస్థ లాలను కూడా అందించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అన్నా రు. పట్టణంలో వున్న నిరుపేదలను గ్రూప్ హౌజింగ్ నిర్మాణాల కోసం గురుకుల పాఠశాల సమీపంలోని 15 ఎకరాల ప్రభుత్వ భూమి ని ఎంపిక చేస్తే దానిని వైకాపా నేతలు అడ్డుకుంటున్నారని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్, కౌన్సిర్లు వేల్పుల పద్మావతి,అనిల్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ బాబు, కమీషనర్ పి.రమేష్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ యలమంలిచి రాఘవ పాల్గొన్నారు.

అర్హుల చెంతకు సంక్షేమం



మాట్లాడుతున్న మంత్రి కామినేని

(మొదటిపేజీ తరువాయి)

ముందుగా ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించుకొని అవసరమైన వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారులు కార్యక్రమాలను మొక్కుబడిగా కాకుండా బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. నియోజక వర్గంలో గ్యాస్ కనెక్షన్ లేని కుటుంబం ఉండరాదన్నారు. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి వంటిదని, పట్టిసీమతో డెల్టకు మేలు జరుగుతోందన్నారు. జన్మభూమిలో గృహనిర్మాణం, వ్యక్తిగత మరుగుదొడ్డి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల, చేనేత, కల్లుగీత పింఛన్లు, ఇళ్ళస్థలాలు, రేషన్ కార్డ్, అభయహస్తం తదితర పథకాలకు సంబంధించిన అర్జీలను తీసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు. మొదటిరోజు జన్మభూమి కార్యక్రమంలో సంక్షేమ పథకాలకు సంబంధించిన వాటిపై పరిష్కారం జరుగుతుందన్నారు.నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి, నాణ్యమైన విద్యుత్ సరఫరాకుప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. దీనిలో భాగంగా సంక్రాంతి పండుగ సం దర్భంగా 7 రకాల సరుకులతో కూడిన చంద్రన్న కానుకను పలువురికి పంపిణీ చేసారు. అనంతరం తామరకొల్లు, మండవల్లి, కొచ్చెర్ల గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, కైకలూరు ఎంపిపి. బండిసత్యవతి, జడ్పిటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మి ,కైక లూరు ఏఎంసీ చైర్మన్ సామర్ల శివ కృష్ణ, నియోజకవర్గ ప్రత్యే కాధికారి ఆనంద్‌బాబు, తహసిల్దార్ శ్రీనివాస్ నాయక్, యంపిడివో. దివాకర్, టిడిపినేత పి.త్రినాధ్‌రాజు, బిజెపి నేత లావేటి వీర సివాజి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చందర్లపాడు, జనవరి 2, మనంన్యూస్:



గుడిమెట్ల కరకట్ట సర్వేపనులను పరిశీలిస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

రాష్ట్రంలో జన్మభూమి మన ఊరు కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు లు, ఫెన్షన్లు, ఇళ్ళు, మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు పంటపొలాలకు సాగునీరు అందించడమే లక్ష్యంగా చంద్రబాబు సర్కారు పని చేస్తుందని, ప్రతి ఎకరానికి నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో మంత్రి దేవినేని ఉమా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉమా మాట్లాడుతూ జన్మభూమి మాఊరు ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ఆర్థిక లోటులో ఉన్నప్పటికీ 65 వేల కోట్లు సంక్షేమ రంగం కోసం ఖర్చు చేసిన ఘనత సిఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. రైతు రుణమాఫీ, ఎన్‌టిఆర్ వైద్యసేవ, చంద్రన్నబీమా, రేషన్ పంపిణి, ఎన్‌టిఆర్ భరోసా తదితర పథకాలను అధ్యయనం చేసేందుకు ఇతర రాష్ట్రాల నుండి ప్రత్యేక బృందాలు మన రాష్ట్రానికి తరలి రావటం ప్రతి తెలుగువాడు గర్వించవలసిన విషయం అన్నారు. గత మూడున్నరేళ్లలో దాదాపు రూ.2 లక్షల కోట్లు పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడం గొప్ప విశేషమన్నారు. దాదాపు 103 సంక్షేమ పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. అనంతరం గుడిమెట్ల 3 వెంకటమ్మ కట్ట సర్వేపనులను మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. ప్రతి ఎకరానికి సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, జెడ్పీటీసీలు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, కంచికచర్ల, నందిగామ మార్కెట్‌యార్డు చైర్మన్‌లు నన్నపనేని లక్ష్మినారాయణ, చిరుమామిళ్ళ శ్రీనివాసరావు(బుజ్జి), జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ రాటకొండ రామకోటేశ్వరరావు, కొత్తా సాంబశివరావు, మేకల సుధాకర్, బండారు హనుమంతరావు, సర్పంచ్ వెంకయ్య, అప్పరావు, వేణు, బొందల రామకృష్ణ, ఉన్నం నరసింహారావు, కొండూరు వెంకటరమణ, దాసరి ప్రభు, చంద్రశేఖర్, పార్టీ నాయకులు,రైతులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జన్మభూమి ద్వారా సమస్యలు పరిష్కారం
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ 1వ వార్డు జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ, జనవరి 2, మనంన్యూస్: జన్మభూమి ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా చంద్రబాబు సర్కారు పని చేస్తుందని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. పట్టణంలోని 1వ వార్డులో మంగళవారం జరిగిన జన్మభూమి మన ఊరు కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నందిగామ నగర పంచాయతీ పరిధిలోని సమస్యలు దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వం పట్టణంలోని పేదలకు పక్కా గృహాలు నిర్మించేందుకు జి ప్లస్ 3 నిర్మాణాలు జరిగే విధంగా ప్రతిపాదనలు చేశామని త్వరలోనే వాటి నిర్మాణాలు చేపడతామని తెలిపారు. పట్టణంలో ప్రజలకు నిరంతరం తాగునీరు అందించడం, పర్యావరణాన్ని కాపాడేందుకు మున్సిపల్ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని, నగర పంచాయతీ పరిధిలో వ్యర్థ పదార్థాలు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ వైవి పద్మావతి, వైస్‌చైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, హౌసింగ్ డిఇ, పట్టణ దేశం పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటరమణ, కౌన్సిలర్ చాకిరి శ్రీనివాసరావు, కో ఆప్షన్ ప్రవీణ, కోటి, సూర్య నారాయణ, పార్టీనాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో దుస్తుల పంపిణీ



నందిగామరూరల్, జనవరి 2, మనం న్యూస్ : పేదలకు తాను సంపాదించిన సంపాదనలో ఎంతోకొంత సహాయం చేయ్యాలని ఆలోచనతో డాక్టర్ కోట చరణ్‌తేజ్, తండ్రి కోట దేవదాసుతో కలిసి మంగళవారం వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. మండలంలోని మాగల్లు ఖాసిం అండ్ ఖాసిం వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట చరణ్‌తేజ్ మాట్లాడుతూ తాను చదువుకునే వయసునుండే ఎంతోమంది పేదలను చూశానని, అప్పటినుండే పేదలకు తనకు చేతనైనంత సహాయం చేయాలనుకునే వాడినని తనకు ప్రస్థుతం ఉద్యోగం వచ్చిందని, దాంతో వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్రలోని భూపాలపల్లి జిల్లా కోపరేటివ్ అధికారి కోట దేవదాస్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయాలనే ఆలోచన రావడం గొప్ప విషయమని, తన కుమారుడు చరణ్ తేజ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత చేయాలని తనకు తోడ్పాటు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు షేక్ కరీముల్లా మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన వెంటనే మొదటిసారిగా వచ్చిన జీతంతో ఈ విధంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. మీరాహుస్సేన్‌ఖాన్ మాట్లాడుతూ ముందుగా డాక్టర్ చరణ్‌తేజ్‌ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అజుముద్దీన్, ఆశ్రమ వాసులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ఎంపికైన నూతన ఆర్యవైశ్య కార్యవర్గ సభ్యులు

నందిగామ, జనవరి 2, మనంన్యూస్ : నందిగామ ప్రాంత ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తామని ఆర్యవైశ్య సంఘ నూతన కార్యవర్గ అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు. మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా కొత్తా వేణుమాధవ్, అడ్డగిరి కృష్ణమూర్తిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు కొత్తగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కోశాధికారిగా నల్లమల్లి మురళి, మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలిగా సముద్రాల జయశ్రీ, ప్రధాన కార్యదర్శి గా గోపు రాజ్యలక్ష్మి, కోశాధికారిగా రాచూరి రత్నకుమారి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను మంగళవారం మండల వాసవి అనుబంధ సంస్థ సభ్యులు ఆర్యవైశ్య సంఘం నాయకులు చల్లా వెంకట నర్సయ్య, నకిరికంటి విశ్వేశ్వరరావు, కందుకూరి కోటేశ్వరరావు, పబ్బతి సురేంద్రనాథ్ బెనర్జి, చల్లా సంగమేశ్వరరావులు అభినందనలు తెలిపారు.

నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి



కార్యాలయం వద్దమాట్లాడుతూన్న పఠాన్ రాజేష్

బాపట్ల టౌన్ జనవరి 2 మనంన్యూస్ : రాజమండ్రిలోని నూరాని మసీదు మౌజన్ యమ్.డి.ఫరుక్‌ను హత్యచేసి, పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని తగులబెట్టి మసీదును ధ్వంసం చేసిన కేసులో నిందితులను 48 గంటల్లో ఆరెస్టు చేయాలని జిల్లా ముస్లిం హక్కుల పరిరక్షణ కమిటి అధ్యక్షుడు పఠాన్ రాజేష్ డిమాండ్‌చేశారు. మంగళవారం కార్యాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ ముస్లిం మనోభావాలను తీవ్రంగా గాయపరచిన నిందితులను వెంటనే ఆరెస్టు చేయకపోతే తమ సంస్థ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మొహిద్దీన్, సిరాజ్, ఆజ్మ,జునీ సలార్, బేగ్, ఇమాం బుజ్జీ తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటినుంచే కష్టపడి చదవాలి

బాపట్ల రూరల్, జనవరి 2 మనంన్యూస్ : నూతన సంవత్సరంలో ప్రాథమిక స్థాయినుండే విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని కష్టపడి చదవాలని, బాపట్ల ఇస్లాంపేట మున్సిపల్ ఆజాద్ ఏలిమెంటరీ స్కూల్ హెడ్‌మాస్టారు డి. ప్రసాద్‌రావు అన్నారు. నూతన సంవత్సరం కేకును విద్యార్థులతో కలిసి కట్‌చేసి,అక్కడ జరిగిన సభలో మాట్లాడారు. కార్యక్రమంలో యమ్. ఉపాధ్యాయులు భాస్కరరావు, కె.యల్. సామ్రాజ్యం, టి. శ్రీనివాసరావు, కె. ప్రసాద్ పాల్గొన్నారు.




స్కూల్‌లో కేక్ కట్ చేస్తున్న ప్రసాదరావు



గన్నవరం: గన్నవరం మండలం అల్లాపురం గ్రామానికి చెందిన మన్నెం చలపతిరావు కుమార్తె స్వప్న కొద్దిరోజుల క్రితం మరణించినది. నిరుపేద కుటుంబం కావడం వలన కనీస కర్మకాండలు నిర్వహించడానికి సైతం ఆర్థిక స్తోమత లేకపోవడంతో గ్రామపార్టీ నాయకులు శాసనసభ్యులు డా.వల్లభనేని వంశీకి పరిస్థితిని వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వంశీ శ్రీమతి వల్లభనేని అరుణరమేష్‌చంద్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నుండి రూ.5,000 ఆర్థి క సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆమేరకు స్థానిక ట్రస్ట్ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షులు పడమట సురేష్ స్వప్న కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సి.డి.సి. మాజీ చైర్మెన్ నల్లూరి వెంకటేశ్వరరావు, అల్లాపురం గ్రామపార్టీ అధ్యక్షులు డొక్కు సాంబశివ, వెంకన్నబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

వ్యక్తి దారుణహత్య



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసులు

కర్లపాలెం, జనవరి 2 మనంన్యూస్ : పేకాట స్థావరం ఒక నిండు ప్రాణాన్ని బలిగొన్న విషాద ఉదంతమిది. కర్లపాలెం మండలం దమ్మనవారి పాలెంకు చెందిన మన్యం ఏడుకొండలు (42) ను గుర్తు తెలియని వ్యక్తులు పిట్టలవానిపాలెం మండలం పోతనకట్టవారి పాలెం సివారులో పేకాట స్థావరం వద్ద పీకకోసి హత్య చేశారు. ఏడుకొం డలును నాంచారయ్య అనే వ్యక్తి బైక్‌పై పేకాట స్థావరానికి తీసుకువె ళ్ళుతుండా ఏమినేని శివయ్య,గోపాలం దాసరి అనేవారు చూసారని, గ్రామస్తులు విలేకరులకు తెలిపారు. మంగళవారం శవాన్ని కనుగొన్న చందోలు పోలీసులు శవాన్ని పంచనామ చేసి బాపట్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు, బాపట్ల డి.యస్.పి. గంగాధరం, రూరల్ సి.ఐ కోటేశ్వరరావులు,కేసు నమోదు చేసుకొని, చందోలు యస్.ఐ చెన్నకేశవులతో కలిసి దర్యాప్తు ప్రారంభించారు. ఆసుపత్రి వద్దకు వచ్చి ఏడుకొండలు శవాన్ని పరిశీలించారు. గ్రామస్తులతో, కుటుంబ సభ్యులతో మాట్లాడారు.

పేదరికాన్ని రూపుమాపడానికే...



బేతనికాలనీలో జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అన్నం



చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపిపి, సర్పంచ్

- జన్మభూమి, మా ఊరు
- నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా రూపుపాంతరం
- ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్

బాపట్ల, జనవరి 2 (మనంన్యూస్ ప్రతినిధి): పేదరికాన్ని రూపుమాపేందుకే మూడునర ఏళ్ళలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన పోరాట పటిమతో స్థిరమైన నాయకత్వంతో ప్రతి విమర్శను సవాలుగా తీసుకొని అభివృద్ధే ధ్యేయంగా నవ్యాంధ్రప్రదేశ్‌ను స్వర్ణంధ్రప్రదేశ్‌గా రూపుదిద్దారాని, గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ టీడీపీ బాపట్ల అసెంబ్లీ ఇన్‌చార్జ్జి అన్నంసతీష్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం బాపట్ల పట్టణంలోని బేతని కాలనీలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమానికి అన్నంసతీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో రైతులకు రూ.24 వేల కోట్ల రైతు రుణాలు మాఫీచే యటంతోపాటు విద్యావైద్యరంగాలకు అధికప్రధాన్యత ఇస్తు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు సహజ వనరుల అభివృద్ధికి పాలు రంగాల్లో టెక్నలజీ వినియోగం చేసి,స్వచ్ఛంద్రప్రదేశ్ కార్యక్రమాలను ముమ్మరంగా చేస్తూ, సంక్షేమ పథకాల అమలులో ప్రజలను సంతృప్తి పరచిన ఘనత ముఖ్యమంత్రా నారాచంద్రబాబునాయుడనేదని కొనియాడారు. 1వ వార్డులో ఎమ్మెల్సీగా తాను పదవి చేపట్టినప్పటినుంచి మూడున్నర సంవత్సరాలలో 100% పనులను పరిష్కారించామన్నారు. ఐదవ విడత జన్మ భూమిలో 360 మందికి రూ1000 పింఛను అందించాం. మరో 17మంది దరఖాస్తు చేసుకున్నారు. వారికి కూడా ఇస్తాం.81 మందికి రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. ప్రతిఇంటికి రెండున్నర లక్షల రూపాయిలతో మరుగుదోడ్లు నిర్మించాం. అందరి దాహం తీర్చటానికి సంక్రాంతినాటికి యన్.టి.ఆర్. సుజల పశకం ద్వారా తాగునీరు అందిస్తాం. కాలనీలో చర్చి అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. అనంతరం అదేవారులోని గంగాపుత్రుల కాలనీ, జన్మభూమి సభలో ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్ కాలనీలో 100 శాతం సిమెంటు రోడ్ల నిర్మిణం, వాటరు పైపులైను,పార్కు, కమ్యూనిటీ హాల్, విద్యుతీకరణ తెలుగుదేశంప్రభుత్వం లక్ష్యం అన్నారు. అలాగే ఒకటవ వార్డులో జనరిక్ మెడికల్‌షాపు,ఏర్పాటుచేసి రూ. 100 ల విలువుచేసే మందులను రూ3035 కే అందజేస్తామన్నారు. సృజల పథకం ఏర్పాటుచేసి కాలనీ వాసులకు తాగునీరు అందిస్తామన్నారు. ప్రజలనుంచిఏటువంట సమస్యవచ్చినా అక్కడిక్కడే పరిష్కారిస్తా మన్నారు. బాపట్ల పట్టణంలోని 17,19 వార్డులలో నిర్వహించిన జన్మభూమి సభలకు ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో బాపట్ల మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య పలుశాఖల అధికారులు, పాల్గొన్నారు.మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లీశ్వరి,వైస్ ఛైర్మన్ లేళ్ళ రాంబాబు, మున్సిపల్ డి.ఈ. సీతారామాంజనేయులు, తెలుగుదేశంపార్టీ నాయకులు దయాబాబు, మార్కెట్ యార్డు ఉపాధ్యాక్షుడు తాళ్ళూరి రామకృష్ణ. జిల్లానాయకుడు తోట నారాయణ , మున్సిపల్ కౌన్సిలర్లు విన్నకోట వీరయ్యానాయుడు,యక్కలదేవి నాగరాజు, భీముడు, సురేష్ షాకా బాపట్ల ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటి అధ్యక్షుడు కర్పూరపు రామారావు పాల్గొన్నారు.

అధికారులు ఫుల్.. గ్రామస్తులు నిల్

- రెండు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు
- కారంపూడిపాడులో ఆలస్యంగా ప్రారంభం
- రెవెన్యూశాఖకు ఫిర్యాదులు వెల్లువ

వట్టిచెరుకూరు : మండల పరిధిలోని కోవెలమూడి, కారంపూడిపాడు గ్రామాల్లో మంగళవారం ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ఆయా గ్రామాల సర్పంచులు తోట సంతోష్‌కుమారి, నాగిశెట్టి అధ్యక్షతన జరిగింది. తహశీల్ధార్, ఎంపీడీవోలు రెండు బృందాలుగా ఏర్పడి జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. కారంపూడిపాడు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో రెవిన్యూశాఖకు ఒక్క ఫిర్యాదు కూడా రాకపోవడం గమనార్హం. ఎక్కువగా ఫించన్‌లు, ఇళ్ల నిర్మాణాల కోసం అర్జీలు అందినట్లు పంచాయతీ ఇన్‌ఛార్జ్ సెక్రెటరీ సూర్యనారాయణ తెలిపారు. ఉదయం గం. 9 లకు ప్రారంభం కావాల్సిన కార్యక్రమం ఉదయం గం. 11.35 లకు ప్రార్ధనా గీతంతో పారంభమైంది. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందేశాన్ని ఇన్‌ఛార్జ్ సెక్రెటరీ చదివి వినిపించే బాధ్యతను తీసుకున్నారు. ఈక్రమంలో ఆయన సీఎం సందేశాన్ని చదువుతూ తడబడ్డాడు. దీంతో సభకు హాజరైన ప్రజలు కొంత అసహనం వ్యక్తం చేశారు. గ్రామంలో టీడీపీలో రెండు వర్గాలు ఉన్న విషయం పాఠకులకు విధితమే. సర్పంచ్ వర్గానికి చెందిన వారు మాత్రమే కార్యక్రమానికి నామమాత్రంగా హాజరయ్యారు. రెండో వర్గానికి చెందిన వారు కార్యక్రమాన్ని నీరు గార్చేందుకు హాజరు కాలేదు. ఎక్కువ మంది మహిళలు ఈకార్యక్రమంలో పాల్గొనడం ఆశ్చర్యం కలిగించింది. గ్రామంలో జన్మభూమి గురించి మైక్ ద్వారా గానీ, లేక డప్పు ద్వారా కానీ తెలియపర్చాల్సి ఉంది. అయితే ఈవిదంగా గ్రామంలో జరగేదని రెండో వర్గం వారు అసహనం వ్యక్తం చేశారు. రెండు వర్గాలతో కార్యక్రమం జరిగినట్లయితే పూర్తిస్థాయిలో విజయవంతం అయ్యేదని స్థానికులు కొందరు అభిప్రాయ పడ్డారు. గ్రామానికి చెందిన కొందరు పింఛన్ లబ్ధిదారులు మాకు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రూ.200లు, కొంతకాలానికి దీన్ని రూ. 1000లుగా ఇచ్చేవరకు మాకు పింఛన్ అందిందన్నారు. గ్రామానికి చెందిన ఒక వర్గం పార్టీ విభేదాలతో మాకు ప్రభుత్వం ఇచ్చే పింఛన్‌ను వారి స్వలాభం కోసం రానివ్వకుండా చేశారని అధికారుల వద్ద అవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమం చివరలో ఎంపిపి శ్రీదేవి హాజరై మాట్లాడుతూ.... ప్రభుత్వం ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజల ముందుకు తీసుకొచ్చిందన్నారు. ఈ గ్రామసభల్లో పార్టీలకతీతంగా మండల ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అధికారులకు అందించాలని కోరారు. గత జన్మభూమిలో వచ్చిన అర్జీలలో ఎక్కువ అర్జీలకు పరిష్కారం చూపినట్లు ఆమె చెప్పారు. అనంతరం సభలో విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, అంగన్ వాడీలకు బాలామృతం పంపిణీ చేశారు. సభ మధ్యలో నూతనంగా ఎన్నికైన మండల టీడీపీ అధ్యక్షుడు మన్నవ పూర్ణచంద్రరావు సభకు హాజరై అధికారులందరినీ పరిచయం చేసుకున్నారు. ఏదిఏమైనా కారంపూడిపాడు గ్రామంలో రెవిన్యూ అధికారి ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభ తాత్కాలికమేనని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. గత జన్మభూమిలో గ్రామానికి సంబందించి రేషన్ కార్డులకు 12 అర్జీలు రాగా ఒక్కరికి మాత్రమే రేషన్‌కార్డు మంజూరైందని తహశీల్ధార్ చెప్పారు. తహశీల్ధార్ సభకు సంబంధించిన విషయాలు మాట్లాడకుండా ఊకదంపుడు ఉపన్యాసాలు చెప్పడంతో సభికులు అసహనం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గ్రామంలో పశువైద్య శిభిరం, ఉచిత వైద్య శిభిరం నిర్వహించి రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈఓపిఆర్‌డి సాయిలీల, ఎంఈఓ ఆదినారాయణ, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ నాగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ వాసిరెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ రాజారత్నం, వెలుగు ఏపీఎం రమేష్ బాబు, ఐసీడీఎస్ సూపర్ వైజర్ జీవనజ్యోతి, వ్యవసాయ శాఖ ఏవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, గ్రామ జన్మభూమి కమిటీ సభ్యులు, ఎంసీఓ సిద్ధు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్ల పంపిణీ



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న సీతారామయ్య

నందిగామరూరల్,జనవరి 2, మనంన్యూస్ : నందిగామ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 2వ తేదీ నుండి 13వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమాలు జరుగుతాయని క్లబ్ అధ్యక్షు లు తొర్లికొండ సీతారామయ్య తెలియచేశారు. లయన్స్ వ్యవస్థాపకుడు మెవ్వన్‌జాన్స్ పుట్టినరోజును పురస్కరించు కుని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షు లు తొర్లికొండ సీతారామయ్య తెలిపారు. 13వ తేదీన ఇంటర్‌నేషనల్ ప్రెసిడెంట్ పుట్టినరోజు సందర్భంగా మండలం లోని మాగల్లు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మంగళవారం అన్నదానం చేశారు.లయన్ చల్లా వెంకటనరసయ్య, మండెపు సీతారామ య్య సౌజన్యంతో ఈ అన్న వితరణ కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. 12 రోజుల పాటు ఈ అన్నదాన కార్యక్ర మాలు జరుగుతాయని క్లబ్ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో లయన్ కోట వెంకట్రావ్, చవట కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీ ప్రోత్సాహం



గన్నవరం, మనం ప్రతినిధి : బహుళ ప్రయోజక సైకిల్ ఆవి ష్కరణకు కృషి చేస్తున్న విద్యార్ధులను ప్రోత్సహించడానికి శాసనస భ్యులు డా.వల్లభనేని వంశీ రూ.25,000 ఆర్ధిక సహాయం అందజేశారు. అమెరికన్ సొసైటీ ఫర్ మెకానికల్ ఇంజనీర్స్ (ఎ.యస్.యమ్.ఈ) వారు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి హూమన్ పవర్డ్ వెహికల్ ఛాలెంజ్ (హెచ్.పి.వి.సి) అనే ఈవెంట్‌ను గత సంవత్సరం నిర్వహించారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో మెకానికల్ విభాగంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న కాటూరి సాయి కుమార్, శ్రీనివాస్, అనూప్ వర్మ, జతిన్ అనే విద్యార్థులు ''అవిధ్యత్'' పేరిట ఒక జట్టుగా ఏర్పడి ఈవెంట్‌ల పాల్గొనడానికి నిర్ణయించుకున్నారు. అప్పటికే వారి మదిలో ఉన్న ఆలోచనకు వాస్తవ రూపం తీసుకొస్తూ ''కె.యల్.7'' అనే సైకిల్‌ను అభివృద్ధి చేశారు. తక్కువ శ్రమ ద్వారా రెట్టింపు వేగంతో ప్రయాణించ గలగడం అలసటలేని చోదన ప్రధాన ఆశయాలుగా సైకిల్‌ను అభివృద్ధి చేశారు. రూ. 1,50,000 ఖర్చుతో తయారు చేసిన సైకిల్‌ను ఈవెంట్‌లో ప్రదర్శించగా 10 వ స్థానంలో నిలిచింది.

చదువుతో పాటు కళలపై ఆసక్తి చూపాలి

కాకతీయ అపోలో విద్యాసంస్థల అధినేత రవీంద్రనాథ్



బహుమతులందుకున్న చిన్నారులతో రవీంద్రనాథ్

నందిగామ, జనవరి 2, మనంన్యూస్ : విద్యార్థులు చదువుతో పాటు కళలపై, క్రీడలపై ఆసక్తి చూపాలని కాకతీయ అపోలో విద్యా సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఎబిసి ఫౌండేషన్ వారు నిర్వహించిన నృత్యోత్సవంలో కాకతీయ విద్యార్థులకు బహుమతులు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. భారతదేశం జాతీయ సమైఖ్యత, సమగ్ర తలను పరిరక్షించాలని వాటి విలువలను కాపాడాలంటూ వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన 405 మంది నాట్య కళాకారులు విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఇటీవల నిర్వహించిన జాతీయ సమైఖ్య నృత్యోత్సవం కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచారన్నారు. ఈ నాట్య ప్రదర్శనలు చూపరులను అబ్బురపరిచాయి. ఈ నాట్య ప్రదర్శనల్లో పాల్గొన్న 405 మంది కళాకారుల పేర్లను హానర్ బుక్ ఆఫ్ వరల్డ్స్‌లో నమోదు చేయబడ్డాయి. ఈ నృత్య కార్యక్రమా ల్లో కాకతీయ అపోలో పాఠశాలకు చెందిన ఆకుల ప్రజ్ఞ, దుద్దుకూరి రూపశ్రీ, యర్రంరెడ్డి శ్రీహరితలు పాల్గొన్నారు. వీరందరూ శ్రీ నటరాజ నాట్య కళామండలి డాన్స్ టీచర్ తోట వెంకట నిర్మల వద్ద శిక్షణ పొందినట్లు స్కూల్ ప్రిన్సిపాల్ కాపా రవీంద్రనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా హానర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన విద్యార్థినుల ను, వారికి కూచిపూడిలో ఇంత చక్కని శిక్షణ ఇచ్చిన డాన్స్ టీచర్ తోట వెంకట నిర్మలను, విద్యార్థినుల తల్లిదండ్రులను కాకతీయ అపోలో విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ కాపా కార్తికేయ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

ఇనాం భూముల విషయంలో

ప్రభుత్వానికి హెచ్చరిక

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయభాను



ప్లేకార్డులతో నిరసన తెలుపుతున్న సామినేని ఉదయభాను, వైసిపి నేతలు

జగ్గయ్యపేట జనవరి 2 మనం న్యూస్ : కృష్ణా జిల్లాలో 15900 ఎకరాలు జగ్గయ్యపేట పట్టణ పరిధిలో 1500 ఎకరాలు మరియు మండల పరిధిలో 2000 ఎకరాల ప్రయివేట్ భూములను ప్రభుత్వ నిషిద్ధ జాబితాలో దేవాదాయ శాఖ వారు ఇనాం భూములు అని ప్రకటించడంలో గత సంవత్సర కాలంగా సంంధిత భూ యజమానులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని ప్రయివేటు భూములను ప్రభుత్వమే దోచుకోవాలని చూడటం దారుణమని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను తెలిపారు. పట్టణంలోని 1వ వార్డు నందు మంగళవారం 5వ విడత జన్మభూమి కార్యక్రమం జరిగే వేధిక వద్ద వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని, ప్రజాప్రతనిధుల అసమర్ధతని ఎత్తిచూపుతూ నల్లజెండాలు, ప్లేకార్డుల ద్వారా నిరసన తెలిపారు. ముఖ్యంగా 50, 60 సంవత్సరాల నుండి భూములను కొనుక్కొని లేఔటులను చేయించుకొని భవనాలను నిర్మించినవారితో పాటు ఒక్కో ఆస్థి పదుల సంఖ్యలో చేతులు మారిందని ఇంతకాలం నుండి అనుభవిస్తున్నా ప్రభుత్వ నిషిద్ధ జాబితాలో ఈ భూముల అమ్మకాలు కొనుగోళ్లు నిలిచిపోయాయి అని, వీరికి బ్యాంకు వారు లోన్ ఇవ్వడం లేదని, తనఖాకు కూడా ఈ భూములు పనికిరాకుండా పోయాయని, కనీసం మున్సిపల్ ప్లానులు కూడా ఇవ్వకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళన మానసిక ఒత్తుడులకు గురిఅయ్యారని, ఈ భూములు కట్నంగా ఇచ్చినవారు కొందరూ ఐతే, పై చదువులకు లోన్స్‌కోసం కొందరు, అమ్ముకొని అప్పులు తీర్చుకుందామని కొందరూ, ఈ ఇనాం భూముల వ్యవహారంతో వారి కుటుంబాలలో గందరగోళ పరిస్థితి ఏర్పడిందని ఆస్తులు ఉండి కూడా పూట గడవని స్థితిలో రోడ్డెక్కిన ప్రజలకు వైయస్ఆర్‌సిపి బాసటగా నిలువుట కోసం ముందుకు వచ్చిందని ప్రభుత్వం దీని మీద పరిష్కారం చూపకపోతే ప్రజల మద్ధతుతో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత నాలుగు విడతలుగా జరిగిన జన్మభూమి కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని లక్షల పిర్యాదులు అర్జీల ద్వారా వచ్చాయని వాటిని పరిష్కరించకుండా మొక్కుబడిగా 5వ విడుత జన్మభూమిని నిర్వహిస్తున్నారని అర్హులు అయిన ప్రతి ఒక్కరికి పెన్షన్లు, పక్కాగృహాలు, రేషన్ కార్డులు, వెంటనే మంజూరు చేయ్యాలని గత ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్, వైయస్ఆర్‌సిపి జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ వేముల పద్మావతి, పార్టీ పట్టణ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, ప్రధాన కార్యదర్శి తుమ్మల ప్రభాకర్, నాయకులు మారిశెట్టి కోటేశ్వరరావు, నీలం నరసింహారావు, శేషం ప్రసాద్, మండలపార్టీ అధ్యక్షులు చిలుకూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు పెద్ద పీట



జన్మభూమి సభలో మాట్లాడుతున్న జడ్పిటిసి



తహసీల్దార్‌కు వినతులు అందజేస్తున్న దృశ్యం

పెదకూరపాడు, జనవరి, 2 మనం న్యూస్: మండల పరిధిలో కంభం పాడు, బలుసు పాడు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మా ఊరి గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథులుగా కంభంపాడు గ్రామంలో జడ్పి టిసి మస్తాన్ షరీఫ్, బలుసుపాడు గ్రామానికి ఎంపి పి పాటిబండ్ల శివమ్మ హాజరై ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్ద పీటవేస్తుందని, అభివృద్ధికి మా రుపేరు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంమని కొనియా డారు. ఈ సందర్భంగా బెల్లంకొండ రామ గోపాల రావు మాట్లాడుతూ జన్మభూమి మా ఊరుగ్రామ సభల ద్వారా ప్రజలకు అవసరమైన రేషన్ కార్డులు నూతన ఫింఛన్‌లు,గృహ నిర్మాణ మంజూరు, తది తర అంశాలపై ధరఖాస్తు చేసుకో వచ్చని ఈ గ్రామ సభ ద్వారా చేపట్టిన కార్యక్రమాలు అభివృద్ధి పనులు మండలంలో అధికంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అర్తిమళ్ల పద్మావతి, సర్పంచ్ అత్తోట బాలశౌరి బచ్చుహనుమంతరావు, తహసిల్దార్ ఎస్వి శ్రీనివా సులు, ఎంపిడివో కె.గీతారాణి, ఎపిఎం సునీత, సిడిపివో శ్రీవల్లి, పవర్ ఏఈ, హౌసింగ్ ఏఈ, ఆర్‌డబ్యు ఎస్ఏఈ, ఎన్ఆర్ఈజిఎస్, వీసివో, డా. భాగ్యలక్ష్మీ, డా. బెన్ని, ఏడి, వీఆర్‌వో, డిసి చైర్మెన్, సత్తెనపల్లి డిపో రడైవర్ పాల్గొన్నారు.

అధికారులకు వినతుల వెల్లువ

పెదకూరపాడు : కంభం పాడు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు గ్రామ సభనందు అంగవై కల్యంలో ఉన్న ఇద్దరు చిన్నారుల తల్లిదండ్రులు పింఛన్ నిమిత్తం తహసి ల్దార్ వివరణ కోరారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ సర్టిఫికెట్ తీసుకొని పింఛ న్‌కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించా రు. ఈ సందర్భంగా జడ్పి టిసి మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఫింఛన్‌లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణాలకు కొదవలేదని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు.

జన్మభూమి ర్యాలీ

బాపట్ల టౌన్ : బాపట్ల శ్రీసరస్వతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు మంగళవారం 32వ వార్డు దగ్గుమల్లివారిపాలెం హరిజన వాడలో జన్మభూమిమా ఊరు సంక్షేమ పథకాల ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ జి.వేదవతి జన్మభూమి కోఆర్డినేటర్ బి.జయశీలలు ఆ వార్డులో ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలగురించి కులాంతర వివాహాలు చేసుకున్న హరిజనులకు ఒక్కొక్కరికి రూ. 50 వేలు ప్రోత్సాహక బహుమతి అందిస్తున్నదని ప్రిన్సిపల్ వేదవతి తెలిపారు. జయశీల మాట్లాడుతూ అంబేద్కర్ సంవృద్ధి వనం పథకం క్రింద రూ.97.69 కోట్లు సంఘీక సంక్షేమ పథకాల క్రింద కేటాయించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినులు జన్మభూమి మా ఊరు ప్రతిజ్ఞచేశారు.



జన్మభూమి ర్యాలీ దృశ్యం

పేదలకు చంద్రబాబు చేసింది శూన్యం

వైసిపి జిల్లా కార్యదర్శి మంగునూరి కొండారెడ్డి

నందిగామ, డిసెంబర్ 2 మనం న్యూస్ :చంద్రబాబు సర్కారు పేద ప్రజలకు చేసింది శూన్యమని ,ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి మా ఊరు గ్రామసభలు బుర్రకథలు, హరికథలకే పరిమితం అయ్యాయని వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మంగునూరి కొండారెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగు విడతల జన్మభూమి గ్రామసభల్లో దరఖాస్తు చేసుకున్న అర్జీలే నేటికీ పరిష్కారానికి నోచుకోలేదన్నారు. అధికారులు మాత్రం జన్మభూమి గ్రామసభలను పండుగలా జరుపుకోవాలని చెబుతున్నారని, సమస్యలు పరిష్కరించకుండా పండుగలా ఎలా జరుపుకోవాలో అర్థం కావడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. గడిచిన మూడున్నరేళ్ళ కాలంలో పెద్దవరం గ్రామంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామానికి చేరుకోవడానికి నాలుగు వైపులా రహదారులు ఉన్నాయని కానీ ఏ ఒక్క రహదారి సవ్యంగా లేదని మండిపడ్డారు. గ్రామంలోని రహదారులు జిల్లా పరిషత్ పరిధిలో ఉన్నాయని వాటిని ఆర్అండ్‌బి రహదారులుగా మార్చాలని పలుమార్లు అధికారులకు లిఖిత పూర్వకంగా విన్నవించినా పట్టించుకోవడం లేదని అన్నారు. జన్మభూమి సభ నిర్వహించేందుకు వచ్చిన అధికారులకు రోడ్ల పరిస్థితి కళ్ళకు కట్టినట్లు కనిపించిందని ఇప్పటికైనా స్పందించి రహదారుల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించారని కానీ చంద్రబాబు హయాంలో పచ్చ చొక్కాల వారికి మాత్రమే సంక్షేమ పథకాలు అందుతున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ప్రజలు పడుతున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం

బాపట్ల టౌన్, జనవరి 2 మనంన్యూస్ : శివముక్కోటి సందర్భంగా బాపట్ల యస్.యన్.పి అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ గంగా పర్వతవర్ధిని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అరుద్రమహోత్సవము సందర్భంగా సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం అత్యంత భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగగా నిర్వహించారు.పంచామృత అభిషేకాలు ప్రత్యేపూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్ల దర్శనంచేసుకొని తరించారు.కార్యక్రమంలో ఆలయ అర్చకులు ప్రసాదుస్వామి, చిట్టిబాబు,కొండిన్య, సురేష్, మెంకట్, వంశీ, మున్సిపల్ కమీషనర్ వెంకట కృష్ణయ్య, మున్సిపల్ కో అప్షన్ సభ్యులు నెమలికంటి హనుమంతరావు, శిఖరం ఫణిరాజశయన్, బాస్కరరాజు, లగాని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా కార్డుల అందజేత

జగ్గయ్యపేట, జనవరి 2 మనం న్యూస్ : జగ్గయ్య పేట పురపాలక సంఘ పరిధిలోని 11వ వార్డులో పెద్దరామాలయం వద్ద జరిగిన 5వ విడత జన్మభూమి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చారుగుండ్ల వెంకట లక్ష్మీ నారాయణ (కొండ) పాల్గొని చంద్రన్న భీమా కార్డులను అర్హులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న వివిధ రకాలైన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మెప్మా సి.వో వెంకట్ మాట్లాడుతూ మెప్మా చేపట్టిన వివిధ రకాల అభివృద్ధి పథకాల గుర్చి, సాధికార మిత్రుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్‌పిలు, స్వయం సహయక్ సంఘ సభ్యులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెదకూరపాడు : మండల కేంద్రంలోని పిఎం చంద్రన్న బీమా పంపిణీ కార్యక్రమం మంగళవారం అందించారు. షేక్ మహ్మద్ షరీఫ్ మరణాంతరం నామిని అయిన జహిరాబికి పిఎంచంద్రన్న బీమా ద్వారా 5 వేల బీమా సొమ్మును ఎంపిటిసి షేక్ ముంతాజ్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్య క్రమంలో యానిమేటర్ బీమామిత్ర వేమవరపు సుమలత పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేత

పెదకూరపాడు , జనవరి 2 మనం న్యూస్: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన , డిబేట్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భగవాన్‌దాసు మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్య ఉంటేనే గౌరవం లభిస్తుందని అన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు పుస్తకాలు మెమొంటోలు , సర్టిఫికేట్‌లు అందించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ జిల్లా సభ్యులు, యూటిఎఫ్, మండల కార్యదర్శి ఓంకార్, యూటిఎఫ్ సమన్వయకర్త చంద్రశేఖర్, ఉపాధ్యాయులు కాత్యాయినీ, రమేష్‌లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై వ్యాసరచన పోటీలు

పెదకూరపాడు, జనవరి 2 మనం న్యూస్: మండలపరిధిలోని లింగం గుంట్ల గ్రామం ఎంపిపిహెచ్ ప్రాథమిక పాఠశాల నందు జన్మభూమి మా





ఊరు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గురించి విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శీలం నేని సాంబివరావు నిర్వహించారు.

క్రైస్తవం మానవాళి మనుగడకు ఒక బాట

అంతర్జాతీయ సువార్తికులు బ్రదర్ అనిల్

జగ్గయ్యపేట రూరల్, జనవరి 2 మనం న్యూస్ : క్రైస్తవం మతం కాదని, అది ఒక మార్గమని అంతర్జాతీయ సువార్తికులు బ్రదర్ అనిల్ అన్నారు. మండలం లోని ఆటోనగర్ ఆమోద ఐరన్ అండ్ స్టీల్ గ్రూప్స్ ఆధ్వర్యంలో నూతన సంవ త్సరం సందర్భంగా కృతజ్ఞతారాధన వేడుకలు భారీస్థాయిలో నిర్వహించారు. వందలాదిమంది క్రీస్తుఆరాధకులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి బ్రదర్ అనిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ్యం మతం కాదని, మార్గమని పేర్కొంటూ మార్గంలో ప్రేమ, సమాధానం ఉన్నాయ న్నారు. ప్రతిమనిషి పుట్టుకలోనే పాపం ఉంటుందని, యేసు ఒక మార్గాన్ని చూపించటానికి ఈ భూమిపై పుట్టాడన్నారు. భూమ్యాకాశాలను తనమాటతో పుట్టించిన ఆయన మానవపాపాల కోసం చనిపోయి తిరిగిలేచాడన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామినేని ఉదయభాను, శాసనస భ్యులు శ్రీరాం రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా), వైసిపి పంచాయితీ రాజ్ జిల్లా అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, ఆమోద గ్రూఫ్ ఆఫ్ ఇండస్ట్రీస్ చైర్మన్ ఉప్పుతోళ్ల కొండలరావు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బ్రదర్ అనిల్

జన్మభూమి మా ఊరు గ్రామసభలు

- ఘనంగా ఐదో విడత జన్మభూమి
- సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఎమ్మెల్సీ అన్నం సతీష్
- పలు గ్రామాల్లో వైసీపీ ఆధ్వర్యంలో నిరసనలు



చిల్లకల్లులో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్

కర్లపాలెం, జనవరి 2 (మనంన్యూస్ ప్రతినిధి): తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి అన్ని వర్గాలకు చెందిన నిరుపేదలకు సంక్షేమపథకాలను అందించటమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తుందని గుంటూరు జిల్లా ఎమ్మెల్సీ టీడీపీ బాపట్ల అసెంబ్లీ ఇన్‌చార్జ్ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం సాయంత్రం కర్లపాలెం మండలం నాగరాజుపాలెంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమం లో పాల్గొని, ప్రసంగించారు. అయన మాట్లాడుతూ గత జన్మభూమి కార్యక్రమంలో పెన్షనులు , రెషన్ కార్డుల కోసం దారఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల ఒకటోతేదినుండే ఫించన్‌లు అందిస్తున్నామన్నారు. రేషన్ కార్డులు మంజురు అయినవారికి కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఏ.జి మార్కెట్ యార్డు కమిటి అధ్యక్షుడు పెనుమెత్స ఆంజనేయరాజు,ఎం.పి.పి.మాడా వెంకటరత్నం, గ్రామ సర్పంచ్ షేక్ వహిదాబీ, కర్లపాలెం సర్పంచ్ విజయ, మండల పార్టీ అధ్యక్షుడు నక్కల వెంకటస్వామి, ఎం.పి.టి.సిలు బాజీ, జన్మభూమి కోఆర్డినేటర్ సుజాత, వ్యవసాయ శాఖ బాపట్ల ఎ.డి.ఎ. ఎ.వి.ఎస్. శాస్త్రి మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లిలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కూడా అన్నం సతీష్ పాల్గొని ప్రసంగించారు.

జన్మభూమిపై మున్సిపల్ ఛైర్మన్ నిరసన

జగ్గయ్యపేట : జన్మభూమి గ్రామ సభల తీరుపై మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి రాజగోపాల్ తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేశారు. 1వ వార్డులో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆ వార్డు కౌన్సిలర్ వేల్పుల పద్మావతి అధ్యక్షతన వహించగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా), ఇతర అధికారులు, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ముందుగా ఛైర్మన్ ఇంటూరి రాజగోపాల్ ప్రసంగించవలసినదిగా కోరడంతో ఆయన మాటాడుతూ జన్మభూమి అనేది వృధా కార్యక్రమంగా వర్ణించారు. పట్టణంలో వేలాదిమంది దేవాదాయశాఖ ఇనాంభూముల సమస్యతో ఇబ్బందులు పడుతుండటం మరోవైపు పురపాలక సంఘం ద్వారా 8కోట్ల రూపాయల విలువ చేసే పనులు నిలిపిపోవడం అదేవిధంగా బాబు వస్తే జాబు ఇస్తామని నేటికి అమలు చేయకపోవడం అనేక మంది ఫించన్ల కోసం దర ఖాస్తు చేసుకుంటే అవగాహన లేని వ్యక్తులతో జన్మభూమి కమిటీ అంటూ ఏర్పాటు చేసుకొని అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అనంతరం సభ నుంచి బయటకువచ్చి ఆ వార్డు కౌన్సిలర్ వేల్పుల పద్మావతితో కలిసి నిరసన వ్యక్తం చేశారు.

కంచికచర్లలో...

కంచికచర్ల : రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి ముఖ్యమంత్రి నిరంతరం కృషిచేస్తున్నారని, పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం కోసమే జన్మభూమి మా ఊరు గ్రామసభలు కార్యక్రమం ప్రభుత్వం చేపట్టినట్లు జెడ్పీటీసీ కోగంటి బాబు, ఎంపిపి వేల్పుల ప్రశాంతి పేర్కొన్నారు. మండలంలోని గొట్టుముక్కల, బత్తినపాడు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు ఆయా గ్రామసర్పంచ్‌లు గుదె రంగారావు, తిరుమలదేవి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కోగంటి బాబు మాట్లాడుతూ పేద ప్రజల సేవే పరమావధిగా బావించిన మన రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, మండల ప్రత్యేక అధికారిణి సుజాత, ఎంపిడిఓ వై పిచ్చిరెడ్డి, తహశీల్దార్ పద్మజ, గుదె ప్రమీలారాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట రూరల్

జగ్గయ్యపేట రూరల్ : మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైన 5వ విడుత జన్మభూమి కార్యక్రమానికి అధికసంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ఇందులో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బాబురావు, ఎంపిపి తాళ్ళూరి పార్వతి, సర్పంచ్ సంపతి విజిత, యంపిడివో ప్రసాద్, తహశీల్దార్ నరసింహారావు, డిప్యూటి తహశీల్దార్ రమేష్, యంఈవో రవీంద్ర నాయక్, ఎన్.ఎస్.పి వర్క్‌ఇన్‌స్పెక్టర్ షేక్ ఖాసీం సైదా, వివిధ గ్రామాల సర్పంచులు, యంపి టిసిలు, నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరప్పాడు తండాలో...

మండలంలోని ధర్మవరప్పాడు తండా గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో, శాసనసభ్యులు శ్రీరాం రాజ గోపాల్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని సమస్యలపై ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం లబ్ధిదారులకు చంద్రన్నబీమా కార్డులను అందజేశారు.

వత్సవాయిలో...

వత్సవాయి : మండలంలో కాకరవాయి, తాళ్ళూరు, మాచినేనిపాలెం గ్రామాలలో 5వ విడత జన్మభూమి ప్రారంభమయ్యాయి. కాకరవాయిలో జరిగిన కార్యక్రమంలో అధికారులు ప్రజల వద్ద నుండి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా యంపిడివో జయచంద్రగాంధీ మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా జన్మభూమి కార్యక్రమం ఉపయోగపడుతుందని, ప్రజల సమస్యలను జన్మభూమి ద్వారా తెలుసుకొని ప్రభుత్వం పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జొన్నలగడ్డ సూచరిత, తహశీల్దార్ భోజరాజు, డీప్టిసి కమల, సర్పంచుల సంఘం అధ్యక్షుడు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, సర్పంచ్ బాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేత

కర్లపాలెం, జనవరి 2 మనంన్యూస్ : కర్లపాలెం మండలం పేరలి జెడ్.పి. ఉన్నతపాఠశాల 10వ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదివి నూటికి నూరు శాతం ఫలితాలు సాధించాలని, పేరలి నరసయ్య చారిటబుల్ ట్రస్టు కన్వీనర్ తిమ్మరాజు వెంకట సుబ్బారావు కోరారు. చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పేరలి బాలకృష్ణమూర్తి 10వ తరగతి విద్యార్థులకు పౌష్టిక ఆహారం పంపిణీ చేసేందుకు రూ. 10వేలు విరాళం ఇచ్చారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుగ్గిళ్ళు, చిరుధాన్యాలను టి.వెంకట సుబ్బారావు, పాఠశాల హెడ్‌మాస్టారు పి.వి. సుబ్బారావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చారిటబుల్ ట్రస్టు నాయకుడు బొమ్మనబోయిన సాంబయ్య, బి. సురేష్, లక్ష్మీకాంతమ్మ, శ్రీనివాసరాజు, రామారావు,సుబ్బారావు,చావలి శంకర్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

బాపట్ల రూరల్ : బాపట్ల పట్టణం సాంఘీక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల విద్యార్ధినిలు కళాశాల విద్యార్థులు మంగళవారం జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని ప్రచారంచేస్తూ నిర్వహించిన భారీ ర్యాలీ అందరిని విశేషంగా ఆకట్టుకొని అలరించింది. ర్యాలీలో పాల్గొన్న గుంటూరుజిల్లా ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ 5వ విడత జన్మభూమి ప్రధాన ఉద్దేశ్యాన్ని వివరిస్తూ తెలుగుదేశం ప్రభుత్వం అమలుచేస్తు పలు పథకాల గురించి వివరించారు. ర్యాలీ నిర్వహించిన గురుకుల పాఠశాల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకటసుబ్బయ్య , మున్సిపల్ ఛైర్‌పర్సన్ తోట మల్లీశ్వరి, మున్సిపల్ కమిషనర్ వెంకట కృష్ణయ్య పట్టణ మండల పార్టీ అధ్యక్షులు తానికొండ దయాబాబు, కావూరి శ్రీనివాసరెడ్డి, గొలపల శ్రీనివాసరావు,అబ్రాదు,ఫరీదు మస్తాన్,రావిపూడి నాగ మల్లేశ్వరరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో నాయీబ్రాహ్మణులకు స్థానం కల్పించాలి

వినుకొండ, జనవరి 02, మనం న్యూస్ : ఎన్నికల సమయంలో నాయీ బ్రాహ్మణులను ఓటు బ్యాంకుగా మార్చుకొని అనంతరం గాలికి వదిలేస్తున్నారని నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంటూరి బాబ్జి అన్నారు. వినుకొండ పట్టణంలో మంగళవారం నిర్వహించిన నాయి బ్రాహ్మణ చైతన్య యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చట్ట సభలలో నాయి బ్రాహ్మణులకు స్థానం లేదని, దక్కించుకునేంత వరక పోరాటం చేస్తామన్నారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం గీతమ్స్ పాఠశాల ఆవరణ యందు నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు, నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల భూ దందా

వినుకొండ, జనవరి 02, మనం న్యూస్ : బొల్లాపల్లి మండలంలోని గుమ్మనంపాడు, రేమిడిచర్ల గ్రామాలలో భూ దందాలు పెట్రేగిపోతున్నాయని వినుకొండ నియోజకవర్గ వైకాపా అధ్యక్షులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండ పట్టణంలోని తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి కేఈ కృష్ణమూర్తి బంధువునని చెప్పు 600 ఎకరాలు నావేనని, మరో వ్యక్తి మరొక తెలుగుదేశం పార్టీ కీలక నాయకుల పేర్లు చెప్పు 300 ఎకరాలు, స్థానిక నాయకునికి 400 ఎకరాల అగ్రహార భూములను అప్పనంగా మింగేస్తున్నారనే అక్కడ స్థానికంగా ఉంటూ ఇప్పటి వరకు సాగు చేసుకొని జీవిస్తున్న ఎస్సీ, ఎస్టీ బిసిలను భయాందోళనకు గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేపిస్తున్నారని తెలిపారు. పేదల భూములను లాక్కొనే ప్రయత్నాలు చేస్తే సహించబోమని, దీని పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవటంతో పాటు సమస్యలు పరిష్కారం కాకుంటే ఆందోళన చేపడతామని తెలిపారు. వీటన్నింటికి స్థానిక ఎమ్మెల్యే అండదండలు ఉన్నట్లు ఆయన తెలిపారు.

గత జన్మభూమిలో అర్జీలు బుట్టదాఖలు

వినుకొండ, జనవరి 02, మనం న్యూస్ : గత నాలుగు విడతల జన్మభూమిలో వచ్చిన అర్జీలను నేటికి పరిష్కరించకుండా 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపట్టడం ఏమిటని డిసిసి అధ్యక్షులు మక్కెన మల్లిఖార్జునరావు అన్నారు. స్థానిక రాజీవ్ ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగువిడతలలో వచ్చిన లక్షలాది అర్జీలను బుట్టదాఖలు చేసి నూతనంగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపు నివ్వటం పబ్బం గడుపుకోవటమేనని అన్నారు. వచ్చిన దరఖాస్తులను ప్రజాప్రతినిధులు, అధికారులు కాకుండా పరిశీలించకుండా జన్మభూమి కమిటీలు సూచించిన వారికే పథకాలు కేటాయించటం దారుణమన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు మంజూరయ్యాయని పలు మార్లు చెప్పున్నారే తప్ప, దాని పై పూర్తి స్పష్టతను ఇవ్వలేదని, ఇప్పటికైనా ఈ జన్మభూమిలోనైన శాశ్వత త్రాగు నీటి సమస్య పరిష్కారం పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ఈపూరు, జనవరి 02, మనం న్యూస్ : విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించాలని శివశక్తి లీల అండ్ అంజన్ ఫౌండేషన్ ఛైర్మన్ గోనుగుంట్ల లీలావతి అన్నారు. ఈపూరు మండలంలోని కొచ్చెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కాకతీయ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం క్రీడా దుస్తులను పంపిణి చేశారు. కార్యక్రమానికి నెల్లూరి హరి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన లీలావతి మాట్లాడుతూ క్రీడలు మానసి ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి ఉపయోగపడుతాయన్నారు. అనంతరం 50 మంది విద్యార్థులకు ఆమె దుస్తులను పంపిణి చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీరాములు నాయక్, ఐనాల కోటేశ్వరరావు, కాకర్లగడ్డ వెంకట రామయ్య, నెల్లూరి శివ రామయ్య, ఆదెయ్య, చిన్న వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎంసి బిల్లుపై వైద్యుల నిరసన

వినుకొండ, జనవరి 02, మనం న్యూస్ : పార్లమెంట్‌లో ప్రవేశపెడుతున్న నేషనల్ మెడికల్ కమీషన్ బిల్లును వినుకొండ మెడికల్ అసోసియేషన్ సభ్యులు వ్యతిరేకించారు. పట్టణంలోని వైద్యులు మంగళవారం ఓపిలను రద్దు చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వినుకొండ పట్టణంలోని నిమ్స్ 24 వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వైద్యవిధాన పరిషత్ సభ్యులు డాక్టర్ గోగినేని సాంబశివరావు మాట్లాడుతూ 130 మంది వైద్యులతో నడపబడుతున్న ఎంసిఐ రద్దు చేసి, 25 మంది నామినేటెడ్ సభ్యులత ఎన్‌ఎంసి ఏర్పాటు చేయటం దారుణమన్నారు. 25 మంది సభ్యులలో కేవలం ముగ్గురు వైద్యులను మాత్రమే సభ్యులుగా చేర్చటం ఏమిటని పేర్కొన్నారు. అనంతరం పలువురు వైద్యులు ఎన్‌ఎంసి బిల్లులోని లోటుపాట్లను వివరించారు. కార్యక్రమంలో పట్టణంలోని వైద్యులు పాల్గొన్నారు.

జన్మభూమిలో అందరూ పాలుపంచుకోవాలి

• జిల్లా కలెక్టర్ బి. లక్ష్మీకాంతం

(మనం న్యూస్ ప్రతినిధి, విజయవాడ): ఒక ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి నిర్వహిస్తున్న జన్మభూమి మాఊరు కార్యక్రమంలో గ్రామస్థులు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టరు బి. లక్ష్మీకాంతం అన్నారు. పెనమలూరు మండలం కానూరు గ్రామంలో మంగళవారం ఐదవ విడత జన్మభూమి మాఊరు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గ్రామంలో సాధించిన ప్రగతితో పాటు రాబోయే కాలానికి గ్రామాభివృద్ధికి కావలసిన నిర్ధిష్టమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ గ్రామ సభల ద్వారా వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సామాజిక పరమైన అంశాలను సాధించుకోవచ్చునన్నారు. ఈ గ్రామ సభల ద్వారా బహుళ ప్రయోజనకరమైన అంశాలను పరిష్కరించుకోవచ్చునన్నారు. ముఖ్యంగా పింఛన్లు, రేషన్ కార్డులు, గృహనిర్మాణాలు, గ్యాస్ కనెక్షన్లు, వ్యక్తిగత మరుగుదొడ్లు, స్వయం ఉపాధి పథకాలు, బ్యాంకు లింకేజి రుణాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇలాంటి ప్రయోజనాలను ఈ గ్రామ సభల ద్వారా పొందే అవకాశం ఉందని వివరించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పరిపాలనలో చేపడుతున్న కార్యక్రమాల వల్ల దేశంలోనే టాప్ 10 గ్రామ పంచాయితీల్లో 6 గ్రామ పంచాయితీలు ఒక్క కృష్ణాజిల్లాలోనే కేంద్ర ప్రభుత్వం గుర్తించడం జరిగిందన్నారు. ఆధార్ అనుసంధాన ప్రక్రియ ద్వారా ఎరువుల పంపిణీ విధానంలో ఈపోస్ వినియోగంలో జిల్లా దేశంలోనే మొదటిస్ధానంలో ఉందన్నారు. 388 జివో ప్రకారం



మాఊరు గ్రామ సభలో కలెక్టర్ లక్ష్మీకాంతం

వివిధ కూడళ్లలో ఉన్న ప్రభుత్వ స్థలాలు నివాసాలు ఉంటున్న వారికి క్రమబద్ధికరించి త్వరలో 90 వేల మందికి పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. సాంస్కృతిక, క్రీడారంగాలను ప్రోత్సహించి వారి ఉన్నతికి విశేష కృషి జరుగుతుందన్నారు. సేవలు చేసిన వారిని గుర్తించి సత్కారాలు చేస్తున్నమని కలెక్టరు తెలిపారు.

జన్మభూమి మా ఊరు గ్రామ సభలను సద్వినియోగం చేసుకొని గ్రామాలను ఆదర్శవంత మెన, ఆరోగ్యవంత మెన విగా తీర్చిదిద్దుకోవాలని గ్రామస్థులను కలెక్టరు కోరారు. గ్రామంలో ఉన్న ప్రాథమిన ఆరోగ్య కేం ద్రం శిథిలావస్థలో ఉందని, దీనిని పున:నిర్మించా లని గ్రామస్థులు కలెక్టరు దృష్టికి తీసుకుని రాగా దీనిపై ప్రతిపాదనలతో వస్తే ప్రభుత్వానికి నివే దించి తగిన విధంగా సహకారం అందించడానికి కృషి చేస్తానని గ్రామస్థులకు తెలిపారు. పెనమలూ రు శాసన సభ్యులు బొడే ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామ సభలు దోహదపడతాయన్నారు. సాధికార మిత్రుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యాక్రమాలను ప్రజల్లోకి తీసు కువెళ్లడం ద్వారా మరింతగా లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చే విధంగా గ్రామ సభలు దోహదపడతాయ న్నారు. రైతులు ఆనందంగా ఉండాలనే ఉద్దేశ్యంతోముఖ్యమంత్రి రైతు రధంలాం టి పథకాలతో చేదోడు, వాదోడుగా ఉంటున్నారన్నారు. పట్టుసీమ జిల్లాల వలన నియోజక వర్గం రైతుల్లో నూతన ఉత్సాహం చేడగల్గుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ఆదర్శవంతమైన గ్రామా లుగా తీర్చిదిద్దడం జరుగుతుందని బొడే ప్రసాద్ అన్నారు.



పించన్ మంజూరు పత్రాలు అందిస్తున్న దృశ్యం

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

వినుకొండ, జనవరి 02, మనం న్యూస్: డ్వాక్రా రుణాలు, రైతు రుణమాఫీ, వృద్దాప్య, వితంతు, వికలాంగ పించన్‌లను సక్రమంగా అందజేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఏ రాష్ట్రంలో లేని విధంగా రాజధాని లేని పరిస్ధితులలో కూడా సంక్షేమ ఫలాలకు ప్రాధాన్యత ఇస్తున్న సియం చంద్రబాబు నాయుడును తెలుగుదేశం పార్టీని ఆదరించాలని జిల్లా టిడిపి అధ్యక్షులు ఎమ్మెల్యే జీ.వి. ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని 1,2,3 వార్డులతో పాటు రూరల్ లోని కొత్తపాలెం, మరికొన్ని గ్రామాలు, ఈపూరు మండలంలోని కొండ్రముట్ల, బొడెపూడివారి పాలెం, నూజెండ్ల మండలంలో చింతల చెరువు, మూర్తింజయపురం, జంగాలపల్లి, బొల్లాపల్లిలోని గుట్లపల్లి, దోమలగుండం, పమిడిపాడు, శావల్యాపురం మండలంలోని శానంపూడితో పాటు మరికొన్ని గ్రామాలలో జన్మభూమి, మావూరు కార్యక్రమాలు జరగగా, కొన్ని ప్రాంతాలలో ప్రత్యేక కలెక్టర్ విజయ చంద్రతో కలిసి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే జీ.వి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాల గూర్చి వివరించారు. అనంతరం నూతనంగా మంజూరైన పించన్ పత్రాలు, రేషన్‌తో పాటు డ్వాక్రా వంటి మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కమీషనర్ డి. రవీంద్ర, చైర్‌పర్సన్ సమీరా షమీమ్‌ఖాన్, ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, అన్ని శాఖల అధికారులు, ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి

కలిదిండి మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అబివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డా. కామినేని శ్రీనివాస్ కోరారు. జన్మభూమి మాఊరి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం మండలంలోని కుచ్చెర్ల గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. గ్యాస్, విధ్యుత్, మరుగుదొడ్లు ఇంటింటి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దాళవా పంటగా అపరాలు పంట వేసిన రైతులకు ఒక తడి పంట నీరు ఇస్తాము అన్నారు. ఇళ్ళ స్ధలాలు పేద వర్గాలతో పాటు నియోజక వర్గంలో అర్హులైన విలేకర్లు అందరికి ఇవ్వాలని నిర్ణయించామని ముందుగా కలిదిండి 8 మంది విలేకరులకు పంపిణీ చేసారు. ఈ ఆదేశాలు ఇచ్చిన వెంటనే స్ధల సేకరణ చేసి విలే కురలకు పట్టాలు ఇచ్చిన తహశీల్దార్ ¯వెన్నెల శ్రీనివాస్‌ను మంత్రి అ బినందించారు. గ్రామ సర్పంచ్ మొవ్వా రమేష్ అధ్యక్షతన జరిగిన స భలో మండల ప్రత్యేక అధికారి అశోక్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడానికే జన్మభూమి



చంద్రన్నకానుకలు అందజేస్తున్న స్పీకర్ కోడెల

గుంటూరు, జనవరి2, మనం న్యూస్: ప్రజా సమస్యలు తెలుసుకోని వెంటనే పరిష్కరించ డానికి జన్మభూమి మాఊరు సరైన వేదిక అని ఏపీ స్పీకర్ డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు అన్నారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట డాక్టర్ కోడెల శివప్రసాదరావు స్టేడియం, మంగళవారం నరసరావుపేట మండలం ములకలూరు గ్రామంలో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకోని పరిష్కరించడానికి 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమం సరైన వేదికని, ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఈ కార్యక్రమంలో ఉన్నందున ఏ సమస్య అయినా వెంటనే పరిష్కరిస్తారు అని ఆయన అన్నారు.

నరసరావుపే టలో గత 70సంవత్సరాల కాలంలో టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప మిగతా ప్రభుత్వాలు ఏమైనా చేశాయా, ప్రజలు అధికారం ఇచ్చింది అనుభవించడానికి కాదు అభివృది, ప్రజాసేవ చేయడానికి అని అన్నారు. నూతన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆర్థిక లోటులో సైతం అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే నెంబర్ వన్ స్ధానంలో ఉన్నదని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి,, సంక్షేమం విషయంలో, రాజధాని, పోలవరం, పట్టిసీమ, సచివాలయం, 24గంటల విద్యుత్, దేశంలోనే మొదటిసారిగా కృష్ణ, గోదావరి కలయిక, పెద్ద ఎత్తున విదేశీ పెట్టుబడులు, జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు ఇలా అనేక విషయాలలో ప్రపంచ బ్యాంకే పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రం ఏపీని ప్రకటించిందంటే అది సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షిత అని స్పీకర్ డా. కోడెల శివప్రసాదరావు స్పష్టం చేసారు. 200ఉన్న పెన్షన్ 1000రూపాయల పెంపు, గ్రామాల్లో 80శాతం సీసీ రోడ్లు, స్మశానవాటికలు, మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు, పంటకుంటలు, వ్యవసాయానికి రైతు రధం ట్రాక్టర్లు, ఆయిల్ ఇంజన్లు, తైవాన్ స్ప్రేయర్లు, సకాలంలో నాణ్యమైన ఎరువులు పంపిణి ఇలా ఎన్నో కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. అంత్యోదయ మిషన్ కింద దేశ వ్యాప్తంగా ఎంపికైన 83 అత్యుత్తమ గ్రామాల్లో 33 మన గ్రామాలే. దేశంలోనే మొదటిసారిగా ఆర్థిక లోటులో సైతం రాష్ట్ర బడ్జెట్లో రైతులకు 24వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. బడి కొస్తా పథకం కింద 66.81 కోట్లతో 1, 81,556 విద్యార్థునులకు సైకిళ్ళు. 1100కాల్ సెంటర్ ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం. గత ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే రూపుమాఫి 24గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదే. ప్రపంచంలో ఎవ్వరూ ఊహించని విధంగా, ఆదర్శంగా తీసుకునే విధంగా స్మశాన వాటికలు, మరుగుదొడ్లు నిర్మించి రికార్డు సృష్టించామన్నారు. కార్యక్రమం అనంతరం పిల్లలకు అక్షారాభ్యాసం, అన్నప్రాసన, ములకలూరులో జరిగిన జన్మభూమిలో లబ్దిదారులకు చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు, పిల్లలకు ఉపకారవేతనాలను , యం.యల్.సి షరీఫ్ లు అందజేశారు.